www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 32 | 16-05-2022 | పుటలు : 4





## సర్ ఆర్థర్ థామస్ కాటన్ జయంతి

గోదావరీప్రాంతజనుల గుండె చప్పుడు!
అనదగిన
ఈ జలమహర్షికి నన్నయవాణి
శతసహస్రవందనములర్పిస్తోం ది.

# నన్నయలో ఐ.ఎస్.ఓ సెకండ్ స్టేజ్ ఆడిట్

**11.05.22 (మీడియా సెల్)**
ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లలో ఐ.ఎస్.ఓ సెకండ్ స్టేజ్ ఆడిట్ ను నిర్వహించారు. టి.యు.వి ఎస్.యు.డి సంస్థ నుండి లీడ్ ఆడిటర్ గా ఆర్.శ్రీనివాసులు, ఆడిటర్స్ గా డా.కె.సుందరేశన్, అశోక్ అప్పింగికర్, బొమ్మ రాజేశ్వర్ హాజరై ఆడిట్ నిర్వహించారు. మూడు క్యాంపస్ లలో రెండు రోజుల పాటు జరిగిన ఈ ఆడిట్ బుధవారం సాయంత్రంతో ముగిసింది. యూనివర్సిటీ ఈసీ హాల్ లోని ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరయ్యారు. వీసీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి అవసరమైన అన్ని గుర్తింపులు తీసుకువచ్చామని చెప్పారు. విశ్వవిద్యాలయాన్ని విద్యాపరంగాను, పరిపాలన పరంగాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. కోవిడ్ సంక్షోభంలో కూడా ఆన్లైన్ ద్వారా విద్య, విజ్ఞాన కార్యక్రమాలను కొనసాగించామని, వందకు పైగా వెబినార్లు నిర్వహించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించామని చెప్పారు. విశ్వవిద్యాలయంలోని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాక్ లో మంచి గ్రేడ్ సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేసారు. తరువాత లీడ్ ఆడిటర్ ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్ర వరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లలో ఐ.ఎస్.ఓ సెకండ్ స్టేజ్ ఆడిట్ ను నిర్వహించామని చెప్పారు. విద్య, పరిశోధన, పాఠ్య ప్రణాళికలు, పరీక్షలు, లైబ్రరీ, అనుబంధ కళాశాలల అనుమతులు, సిబ్బంది నిర్వహణలు వంటి అన్ని అంశాలను పరిశీలించామని తెలిపారు. ఆయా విభాగాల పనితీరు, నాణ్యత ప్రమాణాలు, నూతన విధానాలు వంటి విషయాలను తెలుసుకున్నామన్నారు. రెండు రోజుల ఆడిట్ లో నన్నయ విశ్వవిద్యాలయ నాణ్యత ప్రమాణాలపై సంతృప్తి చెందామని చెప్పారు. మరంత నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచుకొనే విధంగా కొన్ని విభాగాలకు పలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, యూనివర్సిటీ ఐ.ఎస్.ఓ కోర్ కమిటీ కోఆర్డినేటర్ డా.వి.పెర్సిస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డా.కె.దీప్తి, సభ్యులు యం.బాలకృష్ణ, డా.సిహెచ్.భవాని, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

# స్పేస్ ప్రోగ్రామ్‌లో తొలి భారతీయురాలు జాహ్నవి

## నన్నయ వీసీ జగన్నాథరావు ప్రశంసలు



**12.05.22 (మీడియా సెల్)**
నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) యొక్క ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న మొదటి భారతీయురాలు గోదావరివాసి కావడం మనకు గర్వకారణమని, జాహ్నవి దంగేటి ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రశంసించారు. యూనివర్సిటీ ఈసీ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, భారత్ నుండి ఐ.ఎ.ఎస్.పి లో పాల్గొన్న దంగేటి జాహ్నవి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన నాసా యొక్క ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాంకు ప్రపంచ వ్యాప్తంగా చాలా కొద్దమంది మాత్రమే ఎంపికవుతారని అన్నారు. యు.ఎస్.ఎ లో జరిగిన ఐ.ఎ.పి.ఎస్ కు ప్రపంచవ్యాప్తంగా 60 మంది విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారని, దానిలో మొదటి సారిగా భారతదేశం నుండి తెలుగుతేజం, గోదావరివాసి దంగేటి జహ్నావి ఎంపికకావడం మనందరికీ గర్వకారణమని చెప్పారు. పాలకొల్లులోని నిరుపేద కుటుంబానికి జన్మించిన జాహ్నవి లక్ష్య సాధనకు ఎంతో కృషి చేస్తుందని యువత ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. జహ్నావి సంకల్ప శుష్కమైన చొరవ ఆమెకు అవసరమైన లక్ష్యాలను సాధించేలా చేసిందన్నారు. వివిధ దశలను దాటి వ్యోమగామిగా శిక్షణ కూడా పొందిందన్నారు. జీరో గ్రావిటీతో సహా కార్యక్రమాలు, మల్టీ-యాక్సెస్ ట్రెనియుగ్ మరియు అండర్ వాటర్ రాకెట్ లాంచ్ చేసారన్నారు. శిక్షణలో భాగంగా మొదటిసారిగా సెస్నా 172 విమానాన్ని కూడా నడిపారని తెలియజేసారు. పూర్తి స్థాయిలో పైలెట్ ట్రైనింగ్ పొంది స్పేస్ లోనికి వెల్లాలనే ధృడ సంకల్పంతో జాహ్నవి సాధన చేస్తుందన్నారు. విదేశాలలో పైలెట్ ట్రైనింగ్, లైసెన్స్ నిమిత్తం తనకు సహకారం ఎంతో అవసరమని సహృదయంతో జాహ్నవికి సహకరించి తెలుగువారి ఖ్యాతిని విశ్వంలో చాటేవిధంగా నిలపాలన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరుపున జాహ్నవి కి సహకారం అందిస్తున్నామని తెలియజేసారు. జాహ్నవి దంగేటి మాట్లాడుతూ చిన్నతనంలో బామ చెప్పిన చందమామ కథలు నిజం చేయాలనే ఆలోచనతోనే ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. నాసా యొక్క ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్‌లో పాల్గొనే మొదటి భారతీయురాలు కావాలనే కల నిజమైందన్నారు. పూర్తి స్థాయిలో పైలెట్ ట్రైనింగ్ పొంది స్పేస్ లోనికి వెళ్ళి భారతదేశ జెండాను ఎగురవేయాలని లక్ష్యంతో సాధన చేస్తున్నానని చెప్పారు. శిక్షణ, లైసెన్స్ నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాలను కోరుతున్నామని తెలిపారు. కొంత సహకారాన్ని అందిస్తే అంతరిక్షంలో భారతదేశం తరుపున అడుగుపెడతానని తెలియజేసారు. తొలిసారిగా తన ప్రతిభను గుర్తించి ప్రోత్సహాన్ని అందించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుకు కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జిల్లాల విశ్వవిద్యాలయమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో చదువుకుంటానని ఆకాంక్షించారు. అనంతరం జాహ్నవి ని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఎస్.టేకి, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, డా.కె.రమణేశ్వరి, జహ్నావి తల్లి పద్మశ్రీ, కుడుపూడి సారిధి, కుడుపూడి సత్తిబాబు, యూనివర్సిటీ డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మంచి మాట



కీర్తిలేనివానికిని జీవనంబు
నిరర్ధకంబ చూవె!
అవని మీద నిత్యమయిన ధనము నిర్మల
కీర్తియ యట్టి కీర్తివడయుట శ్రమంబె?
(నన్నయ మహాభారతం1-8-31)

కీర్తిలేనివాని బ్రతుకు వ్యర్ధమే.భూమిమీద
శాశ్వతమైన ధనం స్వచ్ఛమైన కీర్తే!
అటువంటి కీర్తిని పొందటం తేలికైన
అంశం కాదు.

# సంపాదకీయం


రాజరాజనరేంద్రుడు

## సహస్రాబ్ది

అవునండి. ఒక రోజు,రెండు రోజులు కాదు.వందేళ్ళ మాటకూడా కాదు... వెయ్యేళ్ళ చరిత్ర.వెయ్యేళ్ళ వైభవం. వెయ్యేళ్ల నాటి రచన. వెయ్యేళ్ల నాటి పాలన.

తూర్పు చాళుక్య ప్రభువైన రాజరాజ నరేంద్రుడు విమలాదిత్య మహారాజు చోళుల ఆడపడుచు కుందవై ల కుమారుడు. తంజావూరు రాజేంద్రచోళుని మేనల్లుడు. గోదావరి తీరంలో కోట. రాజమహేంద్రపురం రాజధాని. **1022** ఆగస్టు **16** రాజరాజనరేంద్రుని పట్టాభిషేక మహోత్సవం. రాజేంద్ర చోళుని కుమార్తె అమ్మంగై రాజరాజు భార్య. నాలుగు దశాబ్దాల పరిపాలన.

రాజరాజు ఇచ్చిన ఆశ్రయం, ఆదరణ నన్నయభట్టారకునిచే తెలుగులో మహాభారత రచన చేయించింది. నన్నయ తెలుగు లిపిని చాలావరకు సంస్కరించి సలక్షణ రూపాన్ని తీసుకొచ్చిన సందర్భమే రాజరాజు 'విపుల శబ్దశాసనుడు'అనే బిరుదు ఇవ్వడానికి కారణమైంది. మహాకావ్యాన్ని రచించడానికి అర్హమైన భాషగా తెలుగును తీర్చిదిద్ది, శ్రావ్యమైన సంస్కృత వృత్తాలను దేశి వృత్తాలతో, ఛందస్సుతో జతచేసి నన్నయగారు మహాభారత రచనకు శ్రీకారం చుట్టారు.నారాయణభట్టు సహకరించారని నన్నాయగారే అన్నారు. నాటి పరిస్థితుల దృష్ట్యా ఆలోచిస్తే నన్నయ చేసిన కృషి ఒక మహత్కార్యంగా మనం గమనించాలి.

రాజరాజనరేంద్రుడు విద్వాంసుడు. ఉదారంగా భూ,ధన దానాలు చేయటం ద్వారా వేద శాస్త్ర విద్యలను,వైదిక యజ్ఞాలను ప్రోత్సహించాడు. ఉదార సిద్ధాంతాల అధ్యయనం ద్వారా ఆయన అనేక జ్ఞాన శాఖల్లో పాండిత్యాన్ని గడించాడు. పురాణాలు ఆగమాలు శాస్త్రాలలో విపులమైన పరిచయం ఉంది. అంతేగాక కవిత్వాన్ని, నాటక సాహిత్యాన్ని అభిమానించాడు. కవి పండితులు సాన్నిహిత్యాన్ని కోరుకున్నాడు.రాజరాజు మహాభారత వీరులను గొప్పగా అభిమానించాడు. తన పూర్వీకులైన పాండవుల ఘనకార్యాలను వినటంలో ఆసక్తి ఎక్కువ. దేశంలో ప్రచారంలో ఉన్న మహాభారత కథ భిన్న అనుకరణలతో ఆయన తృప్తి చెందలేదు. తెలుగు ప్రజలకు మహావీరులైన తన పూర్వీకుల నిజమైన చరిత్రను అందించాలని భావించాడు. తన ఆస్థానకవి, పురోహితుడైన నన్నయభట్టారకుని వేదవ్యాసుడు రచించిన సుప్రసిద్ధ మహాభారత ఇతిహాసాన్ని అందరూ చదువుకోవటానికి, అర్థం చేసుకోవడానికి వీలుగా తెలుగులోకి అనువదించమని కోరాడు.మహాయోధులైన పాండవుల గొప్పతనాన్ని ప్రకటించుకోవడం ద్వారా అనుకోకుండా రాజరాజ నరేంద్రుడు తెలుగు సాహిత్యానికి పునాదులు వేశాడు. ఇది తెలుగు ప్రజలకు రాజరాజు చేసిన శాశ్వతమైన సేవ.

ఇదిగో... ఆ మహనీయుడు తూర్పుచాళుక్య సామ్రాజ్యానికి రాజమహేంద్రపుర రాజధానిలో పట్టాభిషేకం పొంది రాబోయే **2022** ఆగస్టు **16** నాటికి వెయ్యేళ్లు. సహస్రాబ్ది మహోత్సవం.

విశ్వవిద్యాలయంలోకి 'చాళుక్య ద్వారం' నుంచి ప్రవేశిస్తాం.'ఆదికవి నన్నయ' ఆంధ్ర మహాభారతాన్ని రచిస్తున్నట్లుగా ఉన్న శిల్పం దర్శనమిస్తుంది.విశాలమైన విశ్వవిద్యాలయ స్థలం 'రాజరాజ నరేంద్రనగర్'. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న విశ్వవిద్యాలయం గోదావరి జిల్లాల విద్యాభివృద్ధికి కొంగు బంగారం.రాజరాజు పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల కార్యాచరణకు ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు శ్రీకారం చుట్టారు. ఇదొక మహత్తర సందర్భం. చారిత్రక, సాంస్కృతిక, సాహిత్యపరమైన మహోత్సవం. నన్నయ విశ్వవిద్యాలయం ఇందుకు వేదిక కానుంది. జయీభవ! దిగ్విజయీభవ!!

## జియోసైన్సెస్‌లో డా.డి.ఎస్.ఎన్.రాజు ఎండోమెంట్ అవార్డు



అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న దృశ్యం

**12.05.22 (మీడియా సెల్)**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ జియోసైన్సెస్ విభాగం మరియు దివంగత డాక్టర్ డి.ఎస్.ఎన్.రాజు భార్య డి.సత్యవతి మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. యూనివర్సిటీ ఈసీ హాల్ లో గురువారం జరిగిన ఎంవోయూ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, డి.సత్యవతి ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ జియోసైన్సెస్ లో ఎంతో నిష్ణాతులుగా గుర్తింపు తెచ్చుకొన్న దివంగత డా.ఎస్.ఎన్.రాజు గౌరవార్థం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జియాలజీ విభాగంలో ఒక ఫెలోషిప్ ఏర్పాటు చేయాలని మరియు కార్పస్ మనీని భారీ విరాళంగా ఇచ్చారన్నారు. డా. డిఎస్ఎన్ రాజు గౌరవార్థం ఈ బహుమతిని డా. దాట్ల సూర్యనారాయణ రాజు ఎండోమెంట్ అవార్డ్ అని పిలుస్తారని చెప్పారు. ఎమ్మెస్సీలో స్ట్రాటిగ్రఫీ, పాలియోంటాలజీ సబ్జెక్టులో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ఈ ఫండ్ నుండి వచ్చే వడ్డీని అందజేస్తారని తెలిపారు. జియోసైన్సెస్ లోని విద్యార్థులను ప్రోత్సహించేందుకు డా.ఎస్.ఎన్.రాజు భార్య డి.సత్యవతి మరియు స్నేహితులు చేస్తున్న కార్యక్రమం అభినందనీయమన్నారు. ప్రతి ఏటా ఫండ్ కంట్రిబ్యూటర్లలో ఒకరు లేదా డిపార్ట్‌మెంట్‌లోని ప్రముఖ భూవిజ్ఞాన శాస్త్రవేత్త ద్వారా డాక్టర్ డా.ఎస్.ఎన్.రాజు ఎండోమెంట్ ఉపన్యాసం, అవార్డు ప్రదానోత్సవాన్ని నిర్వహిస్తారని తెలియజేసారు. డి.సత్యవతి, స్నేహితులు ఎ.నల్లపరెడ్డి ని వీసీ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్స్ డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, జియోసైన్సెస్ విభాగాధిపతి డా.కె.నూకరత్నం, ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.కె.వి.స్వామి, డా.పీటర్, విభాగాధ్యాపకులు విద్యార్థి ఓనియల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజనరేంద్రుని సహస్రాబ్ది ఉత్సవాలకు ప్రతిపాదనలు

**వీసీ ఆచార్య జగన్నాథరావు**



సహస్రాబ్ది ప్రతిపాదనను వీసీకి అందజేస్తున్న దృశ్యం

**10.05.22 (మీడియా సెల్)**

రాజరాజనరేంద్రునికి రాజమహేంద్రవర రాజ్య చక్రవర్తిగా 1022లో పట్టాభిషేకం జరిగింది. ఇప్పటికి వెయ్యేళ్ళు పూర్త య్యాయి. ఈ పట్టాభిషేకంతో పాటు 1022కు రాజమండ్రి మరో రెండు అనుబంధాలున్నాయి. రాజరాజనరేంద్రుని ఆస్థానంలోని పండితుడు నన్నయ భట్టారకుడు మహాభారతాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించడం మొదలెట్టింది కూడా 1022 లోనే. అదే సంవత్సరంలో రాజమహేంద్రవరం నగర నిర్మాణం జరిగింది. ఈ మూడు అంశాల ప్రాధాన్యతను ప్రస్తుత తరానికి వివరించే రీతిలో సహస్రాబ్ది వేడుకల నిర్వహణకు నన్నయ వర్శిటీ సంకల్పించింది. ఈ మేరకు కొన్ని ప్రణాళికల్ని సిద్ధం చేసి భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు పంపించింది. వర్శిటీ ఓఎసి ఆచార్య టేకి, తెలుగు శాఖాధిపతి డాక్టర్ కెవిఎన్‌వి వరప్రసాద్ , సహాయాచార్యులు డాక్టర్ తలారి వాసులు ఈ ప్రణాళికల్ని సిద్ధం చేశారు . ఈ సందర్భంగా వర్శిటీ ఉపకులపతి మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ రాజమండ్రి కీర్తిని జాతీయ స్థాయిలో దశదిశలా విస్తరింపజేసిన రాజరాజనరేంద్ర పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల్ని ఆయన కొలువలో ఆస్తాన పండితుడైన నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహించడం సముచితమన్నారు. ఉత్సవాల్లో భాగంగా చారిత్రక , సాహిత్య , సాంస్కృతిక రంగాల నిష్ణాతుల్ని ఆహ్వానిస్తామన్నారు. జాతీయ స్థాయిలో ఈ ఉత్సవాలని నిర్వహించి రాజమండ్రి ఘనకీర్తిని ప్రపంచానికి చాటుతామన్నారు.

# రహస్య భారతం పుస్తకం

## విదేశీయుడు చెప్పిన భారత ఆధ్యాత్మిక రహస్యాలు




బ్రిటిష్ జర్నలిస్టు రచయిత అయిన పాల్ బ్రంటన్ బ్రిటిష్ పాలనలో ఉన్న భారతదేశాన్ని 1930 లో పర్యటించి ఎందరో ఆధ్యాత్మికవేత్తలు,మునులను కలిసి తన అనుభవాలతో "ఏ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా" అనే పుస్తకాన్ని రచించాడు. ఊహకు అందని విశేషాలు, నమ్మలేని అనుభవాలతో వుండే ఈ పుస్తకం చదివే వాళ్లను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.మనలోనే చాలా మందికి తెలియని విశేషాలతో మన దేశాన్ని మనకే కొత్తగా పరిచయం చేస్తుంది.

1898 లో బ్రిటన్ లో పుట్టిన పాల్ బ్రంటన్ తర్వాత సైన్యంలో చేరి జర్నలిస్టుగా మారి 1930 లో భారతదేశానికి వచ్చి ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు స్వామీజీలు, మఠాధిపతులు, పీఠాధిపతులు పండితులు ఇలా చాలా మందిని కలిసి మాయమాటలు నుండి యోగ , ధ్యానం వరకు అనేక విషయాలను చర్చించాడు. ఎన్నో కొత్త విషయాలను అన్వేషించాడు.ఆధ్యాత్మికంగా తనను తాను ఎలా మార్చుకున్నాడనేది వివరంగా ఈ పుస్తకంలో తెలియజేశాడు. మనదేశంలో ఈయన కలుసుకున్న వారిలో పూణే లో మెహర్ బాబా నుండి అరుణాచలం లో రమణ మహర్షి వరకు అనేక మంది ప్రముఖులు ఉన్నారు.చెన్నైలో యోగా గురువులును కలిసి అనేక యోగాసనాలు గురించి తెలుసుకొన్నాడు.

వారణాసిలో తాను కలుసుకున్న ఓ జ్యోతిష్యుడు బ్రంటన్ జీవితాన్ని గురించి మొత్తం చెప్పడం, మరో స్వామీజీ తన కళ్ళ ముందే చనిపోయిన పక్షిని బ్రతికించడం వంటివి ఇతనికి ఆశ్చర్యానికి గురిచేస్తాయి. తనపై కనికట్టు ప్రయోగం జరుగుతుందని అనుమానంతో పదేపదే పరిశీలించుకుంటాడు. అలాంటిదేమీ జరగలేదని తెలుసుకున్నాక ఆ అద్భుతాన్ని ఉన్నది ఉన్నట్లుగా రికార్డు చేస్తాడు.

ఇలా భారతదేశం గురించి సకల ఆధ్యాత్మిక రహస్యాలు గురించి తెలుసుకొని 1934 లో స్వదేశం చేరుకొని అక్కడ ఆధ్యాత్మిక భావాలను ప్రచారం చేయడం మొదలుపెట్టాడు. విదేశాల్లో ముఖ్యంగా ఇంగ్లాండ్ లో సనాతన హైందవ ఆధ్యాత్మిక భావాలు ప్రచారం చేసిన వ్యక్తిగా ఈయన కీర్తి గడించాడు.

రమణ మహర్షి తత్వాన్ని ప్రపంచవ్యాప్తం చేసింది ఈయనే.భారతదేశ యాత్రపై ఇలా చేసిన ఈ రచన ప్రపంచవ్యాప్తంగా ఎందరినో భారతదేశం వైపు చూసేలా చేసింది.

ఈ పుస్తకం తెలుగులో "రహస్య భారతంలో నా ఆధ్యాత్మిక అన్వేషణ" అనే పేరుతో అందుబాటులో ఉంది.

**– బి.సుశాంత్ కుమార్**
**బి.ఎడ్.,అనూర్**

# నన్నయలో డాన్స్ కోర్సులకు ప్రణాళికలు


సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**13.05.22 (మీడియా సెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డాన్స్ కోర్సులు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదేశించారు. విశ్వవిద్యాలయం ఈసీ హాల్ లో శుక్రవారం డాన్స్ కోర్సుల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన జాతీయ సాంస్కృతిక మహోత్సవం, అంతర్జాతీయ నృత్య దినోత్సవాలకు దేశ వ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని అన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవడంతో పాటు భావితరాలకు వాటిని అందిచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కళలకు పుట్టినిల్లైన గోదావరి జిల్లాల్లో నృత్య కళను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. గోదావరి జిల్లాల విశ్వవిద్యాలయంగా పేరుపొందిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ద్వారా నృత్య సంబంధిత కోర్సులను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డాన్స్ పీజీ డిప్లమా కోర్సులు మరియు సర్టిఫికెట్టు కోర్సులను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. డాన్స్ ప్రోగ్రామ్ లను ప్రారంభించడమే కాకుండా చాయిస్ బెసిడ్ క్రెడిట్ సిస్టమ్ లో డాన్స్ ను ఒక అంశంగా పెట్టి ఆసక్తిగల విద్యార్థులకు కోర్సును అందించాలన్నారు. నృత్య సంబంధిత కోర్సుల పాఠ్య ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు మరియు విద్యాకళాశాల లలితకళ అధ్యాపకురాలు కదలి శ్రీరాజరాజేశ్వరిదేవిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్స్ డా.కె.సుబ్బారావు, డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.తలారివాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎన్ క్యాంపస్‌ను సందర్శించిన యాప్సీ ఛైర్మన్




**09.05.22 (మీడియా సెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ ని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య. కె హేమచంద్రరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపస్ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. తరువాత అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన కర్తవ్యమని అన్నారు. అధ్యాపకుల జీవిత అభ్యున్నతికి ఉపయోగపడేలా యూనివర్సిటీ ఎప్పుడూ ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య. టి అశోక్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం కమల కుమారి జె.ఎన్.టి.యు.కె వీసీ ఆచార్య. ప్రసాదరాజు, రెక్టార్ కె.వి రమణ, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీహరికోట సందర్శనకు ఇంజనీరింగ్ విద్యార్థులు




**09.05.22 (మీడియా సెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులు శ్రీహరికోటకు పారిశ్రామిక సందర్శనకు వెళ్ళారు. సోమవారం యూనివర్సిటీలోని పారిశ్రామిక సందర్శన యాత్రను రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి ఆచార్య ఎస్.టేకి లు జెండాఊపి ప్రారంభించారు. పారిశ్రామిక సందర్శన యాత్ర వివరాలను ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్ తెలియజేశారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సు పాఠ్యప్రణాళికలలో భాగంగా పారిశ్రామిక సందర్శన యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. శ్రీహరికోట స్పేస్ రీసెర్చ్ సెంటర్ ను సందర్శించేందుకు అనుమతి లభించిందని తెలిపారు. 81 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు పారిశ్రామిక సందర్శన యాత్రకు వెళుతున్నారని చెప్పారు. ఇంజనీరింగ్ విద్యార్థులు శ్రీహరికోట స్పేస్ రీసెర్చ్ సెంటర్ ను సందర్శించి, అక్కడి విషయాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని తెలియజేశారు. భవిష్యత్తులో స్పేస్ రీసెర్చ్ కు సంబంధించిన ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దమయంతికి పి.హెచ్.డి అవార్డు

**11.05.22 (మీడియా సెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మెకానికల్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ మరియు రీసెర్చ్ కన్సల్టెంట్ దమయంతి జేసుదాస్ కు పిహెచ్.డి అవార్డు ప్రదానం చేయడమైనది. బుధవారం యూనివర్సిటీలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు చేతుల మీదుగా పిహెచ్.డి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (బెంగళూరు)లో "ఇన్ఫర్మేషన్ ఎక్స్‌ట్రాక్షన్ అండ్ మ్యాపింగ్ ఫర్ పాపులేటింగ్ ఆన్టాలజీస్ ఇన్ ప్రొడక్ట్ లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్" అనే అంశంపై దమయంతి పరిశోధన చేశారని చెప్పారు. దమయంతి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఫ్యాకల్టీ మెంబర్ మరియు కన్సల్టెంట్‌గా పని చేస్తున్నారని, పరిశోధన ప్రాజెక్టులు, స్టూడెంట్ ఇంటర్న్‌షిప్‌లు మరియు ఇతర విద్యా కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. పిహెచ్.డి అందుకున్న దమయంతి వీసీ జగన్నాథరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి. అశోక్, ఓఎస్‌డి ప్రొఫెసర్ ఎస్. టేకి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. పెర్సిస్ మరియు కోర్సు కోఆర్డినేటర్ లక్ష్మి అభినందించారు.


దమయంతికి పిహెచ్‌డి ప్రదానం చేస్తున్న వీసి

# మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన వీసీ

**14.05.22 (మీడియా సెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రారంభించారు. వీసీ ఆదేశాల మేరకు ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న యూనివర్సిటీ బస్ షెల్టర్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని ప్రారంభించిన వీసీ మాట్లాడుతూ మండుతున్న వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జాతీయ రహదారి పై ఎన్.ఎస్.ఎస ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. ప్రతిరోజు మట్టి కొండలలో చల్లని మజ్జిగ మరియు మంచి నీటిని చలివేంద్రం ద్వారా అందిస్తామన్నారు. సుదూర ప్రాంతాలు జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులకు, విశ్వవిద్యాలయం వారికి ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చలివేంద్రాన్ని ప్రతిరోజు శుభ్రంగా శ్రద్ధతో నిర్వహించాలని ఎన్ ఎస్ ఎస్ బృందానికి ఆదేశించారు. ఎన్.ఎస్.ఎస చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయ అధ్యాపకేతర సిబ్బంది వీసీ జగన్నాథరావు ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ఎన్.ఎస్.ఎస కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి, ప్రిన్సిపాల్ డా.వి. పెర్సిస్, విశ్వవిద్యాలయ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వీసీ జగన్నాథరావు

# ఆక్వాకల్చర్‌లో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**14.05.22 (మీడియా సెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ , ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అరీస్ ఆగ్రో లిమిటెడ్ వారు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. కంపెనీ మేనేజర్ (సౌత్) ఎ.శేఖర్ హాజరయ్యారు. ప్రిన్సిపల్ మరియు ఆక్వాకల్చర్ విభాగాధిపతి డా.కె. రమణిశ్వరి మాట్లాడుతూ అరీస్ ఆగ్రో లిమిటెడ్ వారు మొదటి సారిగా ఆక్వాకల్చర్ విభాగంలో క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించిందని, అమ్మాయిలని కూడా క్యాంపస్ ప్లేస్ మెంట్ లో తీసుకున్నారని తెలియచేశారు . ఆక్వాకల్చర్ విభాగంలో ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. ఆక్వాకల్చర్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆక్వాకల్చర్ విభాగ విద్యార్థులు అందరూ క్యాంపస్ సెలక్షన్స్ సాధించటం ఆనందంగా ఉంటుందన్నారు.



# ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ ఫ్రెషర్స్ పార్టీ..














# ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫ్రెషర్స్ పార్టీ


























ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in